TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-187 | పేజీలు:-4 | శనివారం 20-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ట్రంప్, మెలోనీ మధ్య 'ఫోటో' చిచ్చు.. దౌత్యపరమైన సంక్షోభం

- ఫోటో కోసం ఇటలీ ప్రధాని బతిమాలారని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య
- ట్రంప్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన జార్జియా మెలోనీ
- ట్రంప్ వ్యాఖ్యలు ఇటలీని అవమానించేలా ఉన్నాయని ఆగ్రహం
- నిరసనగా అమెరికా పర్యటనను రద్దు చేసుకున్న ఇటలీ విదేశాంగ మంత్రి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మాటల యుద్ధం పతాక స్థాయికి చేరింది. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 సదస్సు సందర్భంగా తనతో ఫోటో దిగేందుకు మెలోనీ ప్రాధేయపడ్డారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దౌత్య వివాదానికి దారితీశాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇటలీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దీనికి నిరసనగా తమ విదేశాంగ మంత్రి అమెరికా పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇటలీకి - మిగతా 2 లో

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా.. స్విట్జర్లాండ్ ప్రకటన

- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- దాంతో చర్చలు కూడా వాయిదా



అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు - మిగతా 2 లో

# మనకు ఎప్పటికీ ఆయనే స్ఫూర్తి

రాహుల్ బర్త్‌డే సందర్భంగా రేవంత్ విషెస్

- నేడు రాహుల్ గాంధీ పుట్టినరోజు
- దేశ వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు
- దేశానికి రాహుల్ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించిన రేవంత్




నేడు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం. ఏఐసీసీ పిలుపు మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బర్త్‌డే వేడుకలు, సామాజిక

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం వేట

తాలిపేరును స్వాధీనంలోకి తీసుకున్న బలగాలు



- ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణలోకి చొరబడేందుకు మావోలు యత్నిస్తున్నట్టు ఇంటెలిజెన్స్ సమాచారం
- తాలిపేరు ప్రాజెక్టు పరిసరాలను రెడ్ జోన్‌గా ప్రకటించిన ప్రత్యేక బలగాలు
- అడవుల్లోనే ఉండిపోయిన అగ్రనేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్

దట్టమైన ఏజెన్సీ అడవులు మరోసారి తుపాకుల మోతకు, బూట్ల చప్పుళ్లకు రెడీ - మిగతా 2 లో

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్ మళ్లీ వెంటబడి ఓడిస్తాం

మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్




- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత
- కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా
- కార్మికులను కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ - మిగతా 2 లో

## శివసేనలో సంక్షోభం అధ్యక్ష పదవికి రాజీనామాకు సిద్ధమన్న ఉద్ధవ్ ఠాక్రే



- శివసేన (యూబీటీ)లో మరోసారి పెద్ద తిరుగుబాటు
- తొమ్మిది మందిలో ఆరుగురు లోక్‌సభ ఎంపీలు రెబల్‌గా మారడంతో సంక్షోభం
- పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటన

శివసేన (యూబీటీ)లో మరోసారి రాజకీయ సంక్షోభం ముదిరింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం - మిగతా 2 లో

# మేకెదాటు డ్యామ్ కు వ్యతిరేకంగా తమిళనాడు

అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- మేకెదాటు వద్ద కావేరి నదిపై కర్ణాటక నిర్మిస్తున్న ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం
- ఈ ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమన్న సీఎం విజయ్
- ఇటీవల మోదీని కలిసినప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావించిన విజయ్




కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం.. 'మేకెదాటు డ్యామ్' ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక

## రామమందిరంలో ఏం జరుగుతోంది?

నిర్వహణపై మిశ్రా సంచలన వ్యాఖ్యలు



- రామమందిర విరాళాల వివాదం
- నిర్వహణ వ్యవస్థపై నృపేంద్ర మిశ్రా ఆందోళన
- మొత్తం యంత్రాంగాన్ని మార్చాలని సూచన
- విరాళాల లెక్కల్లో లోపాల ఆరోపణ
- పర్యవేక్షణ బలహీనంగా ఉందన్న మిశ్రా

దేశవ్యాప్తంగా కోట్లది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన అయోధ్య - మిగతా 2 లో

## కోల్‌కతాలో నారా లోకేశ్ జోరు

5 గంటల వ్యవధిలో ఏకంగా 17 సమావేశాలు!



- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కోల్‌కతాలో మంత్రి లోకేశ్ పర్యటన
- ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో పాల్గొన్న మంత్రి
- కేవలం 5 గంటల వ్యవధిలో 17 మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం
- ఐటీసీ, శ్యామ్ ఫెర్రో, విక్రమ్ సోలార్, కోల్ ఇండియా వంటి సంస్థలతో చర్చలు
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను వివరించిన లోకేశ్

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ఏకైక లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ - మిగతా 2 లో

## దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైన్ ఏపీలో ప్రారంభం



- దేశంలో స్వాతంత్ర్యం తర్వాత ఇదే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్
- ఏటా 1000 కిలోల శుద్ధి చేసిన బంగారం ఉత్పత్తి చేసే సామర్థ్యం
- బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- రామగిరి సహా మరో నాలుగు ప్రాంతాల్లోనూ బంగారు నిక్షేపాల గుర్తింపు

భారతదేశ బంగారు ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక రాష్ట్రంగా అవతరించనుంది. కర్నూలు జిల్లా జొన్నగిరి గ్రామంలో - మిగతా 2 లో

# సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

- విజయవాడ యువకుడు సాయి కృష్ణ అదృశ్యంపై సీఎం చంద్రబాబు స్పందన
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ అండ ఉంటుందని హామీ
- కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తు జరుగుతోందని వెల్లడి
- దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ




మే 9 నుంచి కనిపించకుండా పోయిన సాయి కృష్ణ విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. సాయికృష్ణ కుటుంబాన్ని

# కోల్‌కతాలో నారా లోకేశ్ జోరు

మొదటిపేజీ తరువాయి – మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐ.సి.సి) ప్లీనరీ సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం కోల్‌కతా వెళ్లిన లోకేశ్, ఆ కార్యక్రమం ముగిసిన వెంటనే తన అసలు కార్యాచరణ మొదలుపెట్టారు. కేవలం 5 గంటల వ్యవధిలో ఏకంగా 17 మంది పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమై, ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం ముగిసిన తర్వాత, లోకేశ్ విరామం లేకుండా పారిశ్రామికవేత్తలతో భేటీల పరంపర కొనసాగించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమామీ గ్రూప్ ఆదిత్య అగర్వాల్, వీసా స్టీల్ విశాల్ అగర్వాల్, శ్రీ సిమెంట్ ప్రశాంత్ బంగుర్‌లతో లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఐటీసీ ఛైర్మన్ సంజీవ్ పురితో భేటీ అయి, రాష్ట్రంలో కొనసాగుతున్న హాస్పిటాలిటీ ప్రాజెక్టులు, కుప్పంలో ఏర్పాటు చేస్తున్న హార్టికల్చర్ క్లస్టర్ల పురోగతిపై సమీక్షించారు. శ్యామ్ ఫెర్రో ఛైర్మన్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్‌తో సమావేశమై, ఏపీలో రాబోయే వారి గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ప్రతినిధులతో సమావేశమై, ఏపీ జెన్‌కోతో భాగస్వామ్యం, పునరుత్పాదక ఇంధనం, రేర్ ఎర్త్స్ వంటి రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చించారు. విక్రమ్ సోలార్ నాయకత్వంతో భేటీ అయి, ఏపీలో సోలార్ సెల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో వారి బ్యాటరీ, ఈవీ తయారీ ప్రణాళికలు, నైపుణ్యాభివృద్ధి భాగస్వామ్యంపై చర్చించారు. బెర్రీ అల్లాయ్స్ వంటి ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న కంపెనీల ప్రతినిధులతో సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఐ.సి.సి ఐటీ సభ్యులతోనూ ప్రత్యేకంగా సమావేశమై ఏపీలోని ఐటీ, జీసీసీ రంగాల్లోని అవకాశాలను వివరించారు. ఈ వరుస సమావేశాలతో లోకేశ్ తన కోల్‌కతా పర్యటనను పూర్తిగా పెట్టుబడుల వేటకే అంకితం చేశారు.

## దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైన్ ఏపీలో ప్రారంభం

మొదటిపేజీ తరువాయి – భారీ బంగారు నిక్షేపాలను గుర్తించడమే కాకుండా, వెలికితీత పనులు కూడా అధికారికంగా ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం తర్వాత దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బంగారు గనుల ప్రాజెక్ట్‌గా ఇది నిలవనుంది. జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.400 కోట్లకు పైగా పెట్టుబడితో ఈ 'జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్'ను చేపట్టింది. సుమారు 598 హెక్టార్ల విస్తీర్ణంలో ఓపెన్-పిట్ మైనింగ్ పద్ధతిలో తవ్వకాలు జరుపుతున్నారు. ఒక్క జొన్నగిరిలోనే దాదాపు 50 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయని అంచనా. పూర్తిస్థాయిలో ఉత్పత్తి మొదలయ్యాక, రాబోయే 15 ఏళ్ల పాటు ఏటా 1000 కిలోల (ఒక టన్ను) శుద్ధి చేసిన బంగారాన్ని ఉత్పత్తి చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భారత్ ఏటా 800 టన్నులకు పైగా బంగారాన్ని వినియోగిస్తుండగా, దేశీయ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. కర్ణాటకలోని హుట్టి గనుల నుంచి సుమారు 1.5 టన్నుల బంగారం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ 2000వ సంవత్సరంలోనే మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో, జొన్నగిరి ప్రాజెక్ట్ దేశీయ ఉత్పత్తికి పెద్ద ఊతమివ్వనుంది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రతి టన్ను ముడి ఖనిజం నుంచి సుమారు ఒక గ్రాము బంగారాన్ని ఇక్కడ వెలికితీయనున్నారు. జొన్నగిరితో పాటు రామగిరి, జవ్వాకుల, చిగురుకుంట-బిస్నాతం వంటి ప్రాంతాల్లో కూడా బంగారు నిక్షేపాలను గుర్తించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఖనిజ రంగంలో దేశాన్ని స్వావలంబన దిశగా నడిపించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

మొదటిపేజీ తరువాయి – ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణ జరుగుతోందని, దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఇవాళ స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లారు. ఆయనను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు. వారి గోడును ఓపికగా విన్న ముఖ్యమంత్రి, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మే 9న ఒక కేసు విచారణ నిమిత్తం కృష్ణలంక పోలీసులు సాయికృష్ణను తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది కస్టోడియల్ డెత్ అయి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సాయికృష్ణ అదృశ్యమయ్యాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే స్పందించిన ప్రభుత్వం, కృష్ణలంక సీఐ నాగార్జును సస్పెండ్ చేసింది. సింగపూర్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సీఎస్, డీజీపీలతో సమీక్ష నిర్వహించి, నిష్పాక్షిక విచారణకు సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమించారు. మరోవైపు, ఈ కేసుపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు విచారిస్తుండగా, తదుపరి విచారణ జూన్ 29కి వాయిదా పడింది.

## శివసేనలో సంక్షోభం అధ్యక్ష పదవికి రాజీనామాకు సిద్ధమన్న ఉద్ధవ్ ఠాక్రే

మొదటిపేజీ తరువాయి – నాడే ఆరుగురు లోక్‌సభ సభ్యులు తిరుగుబాటు బావుటా ఎగరవేయడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ ఆకస్మిక పరిణామాల నేపథ్యంలో ఉద్ధవ్ ఠాక్రే కీలక ప్రకటన చేశారు. తన నాయకత్వంపై కార్యకర్తలకు నమ్మకం లేకపోతే, శివసేన (యూబీటీ) అధ్యక్ష పదవికి రాజీనామా చేయడానికి తాను సిద్ధమని స్పష్టం చేశారు. ముంబైలో జరిగిన పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఉద్ధవ్ మాట్లాడుతూ, పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "నేను పదవిని అంటిపెట్టుకుని ఉండాలని అనుకోవడం లేదు. ఒకవేళ నేను ఈ పదవికి అర్హుడిని కాదని మీరు భావిస్తే, తక్షణమే వైదొలుగుతాను. పార్టీ బాధ్యతలను ఎవరైనా చేపట్టవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఎంపీలు తిరుగుబాటుపై ఓటర్లకు క్షమాపణలు చెబుతూనే, బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాల కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన ఉద్ఘాటించారు. పార్టీకి ఉన్న తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు - సంజయ్ దినా పాటిల్, సంజయ్ దేశ్‌ముఖ్, నగేష్ పాటిల్ అష్టికర్, ఓంరాజే నాయక్ నింబాల్కర్, సంజయ్ జాదవ్, భావ్‌సాహెబ్ - పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించి పార్లమెంటరీ సమావేశానికి గైర్హాజరయ్యారు. వీరంతా ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభౌ వాజే మాత్రమే ఉద్ధవ్ వెంట నడుస్తున్నారు.

## ట్రంప్, మెలోనీ మధ్య 'ఫోటో' చిచ్చు.. దౌత్యపరమైన సంక్షోభం

మొదటిపేజీ తరువాయి – చెందిన లా-7 టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఆమె నాతో ఫోటో దిగాలని ఎంతగానో ఆశించారు. నన్ను బతిమాలారు. నిజానికి నేను ఆమెతో మాట్లాడాల్సిన అవసరం లేకపోయినా, జాలితో ఫోటో దిగాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ఇటలీ ప్రధాని మెలోనీ 'ఎక్స్' వేదికగా ధీటుగా స్పందించారు. "ట్రంప్ చెబుతున్నవన్నీ కల్పితాలని, నేను గానీ, నా దేశం ఇటలీ గానీ ఎవరినీ బతిమాలుకోవడం అంటూ జరగదు" అని ఆమె స్పష్టం చేశారు. మిత్రపక్షాల పట్ల ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రత్యర్థుల పట్ల మృదువుగా వ్యవహరించడం ఆశ్చర్యకరమని ఆమె విస్మయం వ్యక్తం చేశారు. ఈ ఉదంతంపై ఇటలీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, అవి యావత్ ఇటలీని అవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ జూన్ 21-22 తేదీల్లో జరగాల్సిన తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. రక్షణ మంత్రి గైడో క్రొసెట్టో సహా ఇతర మంత్రులు సైతం ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా.. స్విట్జర్లాండ్ ప్రకటన

మొదటిపేజీ తరువాయి – తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

# రామమందిరంలో ఏం జరుగుతోంది?

మొదటిపేజీ తరువాయి – రామమందిరం ఇప్పుడు విరాళాల వివాదంతో వార్తల్లో నిలిచింది. ఈ వ్యవహారం రాజకీయ దుమారానికి దారి తీస్తుండగా తాజాగా రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. మందిర నిర్వహణ వ్యవస్థలో తీవ్రమైన లోపాలున్నాయని, మొత్తం యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని 'ఇండియా టుడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నృపేంద్ర అభిప్రాయపడ్డారు. అనుభవం ఉన్న నిపుణుల చేతుల్లో నిర్వహణ బాధ్యతలు ఉండాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆలయ ఉద్యోగి ఇంటి నుంచి నగదు స్వాధీనం కావడం కలకలం రేపింది. అనంతరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. విరాళాల రిజిస్టర్లు, భద్రతా రికార్డులు, సీసీటీవీ ఫుటేజీలను అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే 'శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్'ఈ ఆరోపణలను ఖండించింది. తమ ఖాతాలు సక్రమంగా ఉన్నాయని, ఎలాంటి అవకతవకలు గుర్తించలేదని ట్రస్ట్ చెబుతోంది. ఈ వివాదం తనను వ్యక్తిగతంగా చాలా బాధించిందని నృపేంద్ర మిశ్రా తెలిపారు. ముఖ్యంగా రామమందిర నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం విచారకరమన్నారు. ప్రస్తుతం ఆలయ నిర్వహణలో ఎక్కువ మంది స్వచ్ఛంద సేవకులే పనిచేస్తున్నారని నృపేంద్ర తెలిపారు. కానీ ఎవరి బాధ్యత ఏంటో స్పష్టంగా రాతపూర్వక ఆదేశాలు లేవని, పని విభజన కూడా సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో దాదాపు 1,500 మంది వివిధ పనుల్లో పాల్గొంటున్నారని, ఇంత పెద్ద వ్యవస్థను కేవలం అనధికారిక పద్ధతుల్లో నడపడం సరైన విధానం కాదన్నారు. భక్తుల విరాళాల నిర్వహణకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని కూడా వెల్లడించారు. 2023 నుంచి 2025 మధ్య జారీ చేసిన పలు ఆదేశాలను తాను పరిశీలించానని చెప్పారు. విరాళాల లెక్కింపు గదిలోకి వెళ్లే సిబ్బంది ఏ దుస్తులు ధరించాలి, లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు ఎలా తనిఖీలు చేయాలి వంటి అంశాల వరకు నిబంధనలు ఉన్నాయని మిశ్రా తెలిపారు. అయితే అవి పూర్తిగా అమలు కాలేదన్న సమాచారం తనకు అందిందన్నారు. భక్తులు నగదు మాత్రమే కాదు, బంగారు ఉంగరాలు, నగల వంటి విలువైన వస్తువులను కూడా విరాళంగా సమర్పిస్తారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో నగదు, నాణేలు, విలువైన లోహాల లెక్కల్లోనూ లోపాలు జరిగినట్లు తనకు అనిపిస్తోందన్నారు. అసలు సమస్య కేవలం లెక్కల దగ్గరే లేదని, పర్యవేక్షణ వ్యవస్థ కూడా బలహీనంగా ఉందని మిశ్రా వ్యాఖ్యానించారు. బ్యాంకు ప్రతినిధులు, ట్రస్ట్ ప్రతినిధులు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించాల్సి ఉన్నా, అది ఆశించిన స్థాయిలో జరగలేదని తెలిపారు. విరాళాలు లెక్కించిన తర్వాత వాటిని బ్యాంకులకు తరలించే దశలో కూడా తగిన పర్యవేక్షణ లేదన్నారు. ఎక్కడో ఓచోట పర్యవేక్షణలో లోపం జరిగిందని అభిప్రాయపడ్డారు. నిజాయతీతో పాటు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని, ఈ రెండు అంశాల్లోనూ వైఫల్యం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

# మేకెదాటు డ్యామ్ కు వ్యతిరేకంగా తమిళనాడు

మొదటిపేజీ తరువాయి – ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఉదయం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుది అవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ డ్యామ్ నిర్మాణం గనుక చేపడితే దిగువన ఉన్న తమిళనాడులోని కావేరి డెల్టా పరివాహక ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, వారి జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పర్యావరణ, సాంకేతిక అనుమతులు మంజూరు చేయకూడదని తీర్మానం ద్వారా డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ తీర్మానానికి ముందే, గత నెలలో విజయ్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని తక్షణమే అడ్డుకోవాలని కోరుతూ ఆయనకు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. కావేరి నదీ జలాల నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న ఇతర బేసిన్ రాష్ట్రాల (తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి) రాతపూర్వక అనుమతి, ఆమోదం లేకుండా కర్ణాటక ఏకపక్షంగా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీల్లేదని విజయ్ ప్రధానికి వివరించారు. ఈ విషయమై కర్ణాటకకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరుల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రధాని మోదీని అభ్యర్థించారు. తమిళనాడు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంతో ఇప్పుడు బంతి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లింది.

# మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

మొదటిపేజీ తరువాయి – వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. "అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఇటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ (నమో) ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



## మనకు ఎప్పటికీ ఆయనే స్ఫూర్తి

మొదటిపేజీ తరువాయి – కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాహుల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. "మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయక నాయకుడైన రాహుల్ గాంధీ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సామాజిక న్యాయం అందించడం, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న అచంచలమైన నిబద్ధత కోట్లాది మందికి నిరంతరం కొండంత స్ఫూర్తినిస్తోంది. ఆయన దేశానికి, దేశ ప్రజలకు ఇలాగే తన నిరంతర సేవలను కొనసాగించాలి. రాహుల్ గాంధీ గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరింత శక్తితో వర్ధిల్లాలని నేను మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నాను" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న గాంధీ భవన్ సహా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు పంచుతున్నారు. పలు ప్రాంతాల్లో పేదలకు అన్నదానాలు, ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం వేట

మొదటిపేజీ తరువాయి – అవుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి భారీ సంఖ్యలో మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దుల గుండా తెలంగాణలోకి చొరబడేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో అటు ఛత్తీస్‌గఢ్, ఇటు తెలంగాణ సరిహద్దుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ చొరబాటు యత్నాలను ప్రాథమిక దశలోనే తుత్తునియలు చేసేందుకు ఇరు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగాలు రంగంలోకి దిగాయి. మావోయిస్టులు అడవి మార్గాల గుండా మైదాన ప్రాంతాల్లోకి రాకుండా ఉండేందుకు సరిహద్దులోని అత్యంత కీలకమైన 'తాలిపేరు' ప్రాజెక్టును స్పెషల్ ఫోర్సెస్ (ప్రత్యేక బలగాలు) తమ పూర్తి అధీనంలోకి తీసుకున్నాయి. ప్రాజెక్టు పరిసరాలను రెడ్ జోన్‌గా ప్రకటించి, అడవి గుండా వెళ్లే ప్రతి రహదారిని, చిన్న చిన్న కాలిబాటలను సైతం పోలీసులు పూర్తిగా బ్లాక్ చేశారు. అనుమానాస్పదంగా రాకపోకలు సాగించే ప్రతీ ఒక్కరిని జల్లెడ పడుతున్నారు. గతంలో ప్రభుత్వాలు ప్రకటించిన పునరావాస ప్యాకేజీలను తిరస్కరించి, ఇంకా అడవుల్లోనే ఉండిపోయిన అగ్రనేతలే లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతున్నట్లు సమాచారం. గతంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి, ప్రస్తుతం లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతున్న పాత సానుభూతిపరుల కదలికలను కూడా ఇంటెలిజెన్స్ నిశితంగా గమనిస్తోంది. అడవుల్లో ఉన్న యాక్షన్ టీమ్స్‌కు క్షేత్రస్థాయి నుంచి రసాయనిక సామాగ్రి, ఆహార సరుకులు లేదా అంతర్గత సమాచారం లాంటి లాజిస్టిక్ సపోర్ట్ ఏమైనా అందుతోందా అనే కోణంలో పోలీసులు అణువణువు తనిఖీలు చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో అత్యాధునిక ఆయుధాలతో రంగంలోకి దిగిన ఇరు రాష్ట్రాల ప్రత్యేక బలగాలు సంయుక్తంగా ఏజెన్సీ గ్రామాలను చుట్టుముట్టి భారీ కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. ఎప్పుడు ఏ వైపు నుంచి తుపాకీ గర్జన వినబడుతుందో తెలియని సందిగ్ధావస్థతో ప్రస్తుతం సరిహద్దు ఏజెన్సీ గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి.

# 'టెక్' యుద్ధం షురూ.. అత్యాధునిక సాంకేతికతలపై యూఎస్ గుత్తాధిపత్యం

**ఆంత్రోపిక్ లేటెస్ట్ మోడళ్ల నిషేధంపై సర్వత్రా విమర్శలు**

**రేపు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ విషయంలో కూడా ఇలాగే చేయరని గ్యారెంటీ ఏమిటని టెక్ నిపుణుల నిలదీత**

**టెక్నాలజీ ఓ ఆయుధంగా మారిపోయిందంటూ ఆందోళన**

**ఏఐలో భారత్ స్వయంసమృద్ధి సాధించడం ముఖ్యమని సూచన**




కొత్తగా ఓ ప్రాంతానికి వెళ్లాలనుకొంటే రూట్ మ్యాప్ కోసం ముందుగా గుర్తొచ్చేది గూగుల్ మ్యాప్స్. ఆఫీసులో కంప్యూటర్ పని చేయాలంటే మైక్రోసాఫ్ట్ ఓఎస్ ఉండాల్సిందే. మిత్రుడు అడిగిన వంద రూపాయలను క్షణాల్లో పంపాలంటే 'గూగుల్ పే'ను తెరుస్తాం. వందల జీబీల డాటాను అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో స్టోర్ చేసుకొని.. అవసరమైనప్పుడు వాడుతాం. ఇలా ఒక్కటేమిటీ.. పొద్దున లేచింది మొదలు.. ముందుగా చూసుకొనే వాట్సాప్ మెసేజీ నుంచి పడుకొనేప్పుడు చివరగా చూసిన ఇన్‌స్టా రీల్ వరకూ మన జీవితమంతా టెక్నాలజీ చుట్టూ పరిభ్రమిస్తుంది. అయితే, ఉన్నట్టుండి ఈ కంపెనీలు తమ సేవలను నిలిపేశామని చెప్పాయనుకోండి. ఏమిటీ మన పరిస్థితి? ఊహిస్తేనే ఆందోళనకరంగా ఉంది కదూ. అయితే, ఆ రోజు ఎంతో దూరంలో లేదని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సైన్యం, ఆయుధాలు, సైబర్ ఎటాక్స్ ద్వారా ఇప్పటివరకూ జరిగిన యుద్ధాలు.. ఇకపై టెక్నాలజీ షేరింగ్‌పై ఆధారపడి నడుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఆంత్రోపిక్ తాజా ఉదంతాన్ని గుర్తు చేస్తున్నారు.జఠ్ఎ ఴ వాశీఝ్రీ +బఅఃవం

### అసలేం జరిగింది?

ఏఐ దిగ్గజం ఆంత్రోపిక్ తన క్లాడ్ ప్లాట్‌ఫామ్‌లో కొత్తగా విడుదల చేసిన అత్యంత శక్తివంతమైన మిథోస్ తరగతి మోడళ్లపై అమెరికా ప్రభుత్వం ఆకస్మికంగా ఆంక్షలు విధించింది. ఈ తరగతిలోని ఫ్యాబిల్ 5, మిథోస్ 5 వెర్షన్లను అమెరికన్ పౌరులకు తప్ప మరే విదేశీయులకు ఇవ్వరాదని నియంత్రణ తీసుకొచ్చింది. అమెరికాలో పనిచేసే విదేశీ వ్యక్తులకు కూడా ఈ మోడల్స్ అందుబాటులో ఉంచరాదని అమెరికా వాణిజ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. దేశ భద్రతా కారణాల పేరిట ఈ ఆంక్షలను తెచ్చింది. దీంతో ఈ సేవలను పూర్తిగా ఆంత్రోపిక్ నిలిపేసింది. కాగా ఇతర దేశాల మీద పైచేయి సాధించే ఏఐ మోడళ్లను నియంత్రణలోకి తెచ్చుకునేందుకే అమెరికా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకొంటున్నదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### భారత కంపెనీలకు ఇబ్బందులే..!

అత్యాధునిక ఏఐ టూల్స్ వినియోగంపై ఆంక్షల నిర్ణయం భారత టెక్ కంపెనీలకు కొత్త ఇబ్బందులు తీసుకొస్తాయని నిపుణులు చెప్తున్నారు. స్టార్టప్ కంపెనీలకు అడ్వాన్స్‌డ్ ఏఐ మోడల్స్ యాక్సెస్ ఉండబోదని, సైబర్ సెక్యూరిటీ సంస్థలు అత్యాధునిక టెక్ టూల్స్‌ను కోల్పోతాయని, దేశీయ సాఫ్ట్‌వేర్ సంస్థల పోటీ సామర్థ్యం పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది పరోక్షంగా దేశ జీడీపీపై కూడా ప్రభావం చూయించవచ్చని చెప్తున్నారు.

### స్వయంసమృద్ధి అవసరం

ఆంత్రోపిక్ ఏఐ టూల్స్‌పై తాజాగా ఆంక్షలు విధించిన అమెరికా ప్రభుత్వం.. భారతీయులు ఎక్కువగా వినియోగించే అమెరికన్ కంపెనీల సేవలపై కూడా నిషేధం విధించే అవకాశం లేకపోలేదని నిపుణులు చెప్తున్నారు. ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా వేదికలు, గూగుల్ మ్యాప్స్, గూగుల్ పే, గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్‌స్టోర్, మైక్రోసాఫ్ట్ ఓఎస్, వీసా, మాస్టర్‌కార్డ్ వంటి పేమెంట్ వేస్, మొబైల్‌లో వాడే ఆపరేటింగ్ సిస్టమ్స్ ఆండ్రాయిడ్, ఐఓఎస్, అమెజాన్ వెబ్ సర్వీసులు, మైక్రోసాఫ్ట్ అజూరా, గూగుల్ క్లౌడ్ వంటి క్లౌడ్ సర్వీసులు, ఓపెన్‌ఏఐ, ఉబర్ క్యాబ్స్ వంటి అమెరికన్ కంపెనీల సర్వీసులను ట్రంప్ సర్కార్ నిలిపేస్తే ఇండియన్స్ పరిస్థితి ఏమిటని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత ప్రపంచంలో టెక్నాలజీ ఓ ఆయుధంగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని అడ్డుకోవాలంటే, అత్యాధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో భారత్ స్వయంసమృద్ధి సాధించాల్సిన అవసరం ఉన్నదని చెప్తున్నారు.

### సాంకేతికతను ఆయుధంగా..!

ఆంత్రోపిక్ మోడల్స్‌పై అమెరికా నిషేధాన్ని పలువురు టెక్ పారిశ్రామికవేత్తలు ఖండించారు. 'ప్రపంచీకరణ చచ్చిపోయింది' అని జోహో సంస్థ మాజీ సీఈవో శ్రీధర్ వెంబూ ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీ ఓ ఆయుధంగా మారిపోయిందని, దేశ సార్వభౌమాధికారం, భద్రత పూర్తిగా టెక్నాలజీ మీద ఆధారపడ్డాయని హెచ్చరించారు. భారత్ తన సొంతదారిని వెతుక్కోవాల్సిన సమయం వచ్చిందని సూచించారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో (గ్రాఎజ) పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్-- మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేంద్ర గౌడ్, చౌడా శ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్, దుంపనబోయిన శ్రీనివాస్, యాముసాగర్, జిమ్ వేణు, చందు గౌడ్, సుశాంత్, తౌఫిక్, బిల్లా వెంకట్, చోటు, రఘు, ఉలిపి శ్యామ్, వెంకటేష్ యాదవ్, సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనపై ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రిలో అవగాహన సదస్సు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై శుక్రవారం ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా యువతకు, ఉద్యోగార్థులకు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటిక ఉ ఉర్దూ మెడికల్ పాఠశాల ఏర్పాటు విషయమై మైనారిటీ సంక్షేమ శాఖామంత్రిని కలిసిన కూకట్పల్లి ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** అల్లాపూర్, యూసుఫ్ నగర్‌లోని ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి, నిర్వహణ సర్వే నెం. 18లో ఉర్దూ మెడికల్ స్కూల్ ఏర్పాటు అంశాలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ స్థానిక ప్రతినిధుల బృందం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ యూసఫ్ నగర్ స్మశాన వాటికను అల్లాపూర్ డివిజన్ వారికే కేటాయించాలని... అలాగే సరైన సౌకర్యాలు, రక్షణ కల్పించాలని, ఉర్దూ మెడికల్ స్కూల్ ద్వారా వైద్య, విద్యా సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు... దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అజారుద్దీన్ సమస్యలను పరిశీలించి, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

## దేశ ప్రజల గొంతుకై నిలుస్తూన ప్రజా సేవకుడు మన రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు





**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 19:** భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మరబోయిన అనిల్ కుమార్ యాదవ్,రాములు గౌడ్,డివిజన్ అధ్యక్షులు జహంగీర్,అలీ,నగేష్ నాయక్,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శామ్యూల్ కార్తీక్,విజయ్ భాస్కర్ రెడ్డి,పట్వారీ శశిధర్,మన్నేపల్లి సాంబశివ రావు,యలమంచి ఉదయ్ కిరణ్,నర్సింగ్ రావు,శివ, ఇస్మాయిల్,హరి కిషన్,యాదయ్య,వెంకట్ రెడ్డి,గఫూర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మహేందర్,భాస్కర్ చారి,జయ సాయి,సతీష్,మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,జయ,శాంత,అనిత తదితరులు పాల్గొనారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన సమీప బంధువు వివాహ వేడుకకు విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు ని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై కొద్దిసేపు ఆత్మీయంగా చర్చించారు. దేశ సేవలో వెంకయ్య నాయుడు అందించిన విశిష్ట సేవలను, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. ప్రజా జీవితంలో ఆయన చూపిన మార్గదర్శకత్వం, విలువలతో కూడిన రాజకీయ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నూనె గ్యాస్ లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు

### మహిళలను అభినందించిన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని అధ్యక్షతన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన (సుశాసన్), వికసిత్ భారత్ జన కళ్యాణ్ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు 19వ తేదీన మేడ్చల్ జిల్లాలోని మోతీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో వినూత్నమైన వంటల పోటీలు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణ, సహజమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నూనె గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటలు తయారు చేసే విధంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళల ప్రతిభ, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలు కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆరోగ్యకరమైన వంట విధానాలపై అవగాహన పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో కూడా నిర్వహించాలని సూచించారు. అనంతరం పోటీలలో విజేతలకు గ్యాస్ వినియోగం లేకుండా వంట చేసుకునేందుకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్ తదితర బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీకర్ రావు, మోతి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, మోతి నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు శోభారాజన్, నాగరాజు, సద్గుణ రెడ్డి, అంజిరెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హేమ దుర్గా భవన్ లో శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షతన ఏ బ్లాక్ డబి అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, తూము వేణు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకులు, మైనారిటీ నాయకులు, ూజ సెల్ నాయకులు, దీజ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా,కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేసారు. రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ నాయకులు ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 19:** శుక్రవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి నాయకత్వంలో బాలాజీ నగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కటింగ్, పుస్తకాలు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు, కూకట్పల్లి నియోజకవర్గ మైనార్టీ ఫైనల్స్ కోఆర్డినేటర్ మేకల మేకలు, ఖఎఛ డైరెక్టర్ పనింద్ర కుమార్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రాజేష్ గౌడ్, రాజు ముదిరాజ్, బాబ్జి కుమార్, మల్లి బాబు, కొమ్ము బాబు, వనజ, స్వాతి రెడ్డి, కోమలి, సరోజ, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, జాన్ అన్న, బాలాజీ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ బాబు, వసంత నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రసాద్ బాబు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీ పెన్షన్ వెరిఫికేషన్!



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 19:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పరిశీలనలో అర్హత లేని లబ్ధిదారుల పేర్లను తొలగిస్తూ మొత్తం 1.28 లక్షల పెన్షన్లు రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**రద్దైన పెన్షన్లలో:** మృతుల పేర్లు వలస వెళ్లినవారు ప్రభుత్వ ఉద్యోగుల పేరెంట్స్ 5 ఎకరాలకు పైగా భూమి కలిగినవారు ట్యాక్స్ పేయర్స్

**గ్రామీణ ప్రాంతాల్లో:** 1.02 లక్షలు

**మున్సిపాలిటీల్లో:** సుమారు 26 వేల

అదే సమయంలో సామాజిక భద్రత పథకాల కింద కొత్త లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తూ 48 వేల మంది వికలాంగులు, వితంతువుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. అర్హులైన వారికి త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంది.

## స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు నోటీసులు



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 19:** సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో.. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ సమన్లు అల్లు అర్జున్ సహా మొత్తం 19 మందికి నోటీసులు జారీ చేసిన నాంపల్లి కోర్టు ఈ కేసులో అల్లు అర్జున్‌ను ూ11గా చేర్చిన పోలీసులు

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి



**నిజం న్యూస్ అమీన్పూర్ ప్రతినిధి, జూన్ 19:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, దేశ ప్రజల సమస్యలను పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ ధైర్యంగా ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం, రైతులు, యువత, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ విజయానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# నేతాజీ నగర్ లో శ్రీ సాయినాధుని 16వ వార్షికోత్సవ పూజా కార్యక్రమం

### పాల్గొన్న జోషి రాఘవేంద్ర శర్మ, బేరి రాంచందర్ యాదవ్

### సాయినాధుని దీవెనలు ప్రజలకు కలగాలని పూజలు చేసిన బేరి రామచందర్ యాదవ్

### గారెల వెంకటేష్ అమృత ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం





**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 19:** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ గుల్ మోర్ పార్క్ మన శ్రీ సాయి బృందావన క్షేత్రం 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారికి పాదపూజ మధ్యాహ్నం 1గంటలకు అన్నదానం కార్యక్రమం అన్న సమారాధనకు సాయి ఫోటో స్టూడియో యజమాని, అమృత పతాంజలి యోగ గురువు గారెల వెంకటేష్ అమృత ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతో నలుగురు దాతలు నేతాజీ నగర్ లో నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, ఆలయ ప్రధానార్చకులు జోషి రాఘవేంద్ర శర్మ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీలోని భక్తులు అందరు సహ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ గురుదత్త సద్గురు సాయినాధుని దర్శించుకున్నారని బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలియజేశారు. స్వామివారిని దర్శించుకున్న బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడాలి పాడిపంటలు బాగుండాలి అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలన్నారు. అందరూ ఐక్యమత్యంతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, నెహ్రూ నగర్ శ్రీకాంత్, నరసింహ, నాందేవ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, నారాయణ, మహిళా సంఘం చిట్టెమ్మలాల్ రెడ్డి, సత్యమ్మ, వెంకటేష్ మేస్త్రి, మనోజ్ ముదిరాజ్, ఎన్ఎన్ రెడ్డి బోటిక్ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి దంపతులు, మౌలానా, సాయి భక్తులు ఆగమయ్య గౌడ్, సతీష్, మరియు పెద్ద ఎత్తున సాయి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఫోన్ పే యూజర్లకు బిగ్ షాక్

అర్జంట్ గా ఈ పని చేయండి..

లేకపోతే డబ్బులు కట్..

ఫోన్‌పే యూజర్లకు బిగ్ అలర్ట్

ప్రతి త్రైమాసికానికి రూ. 100 చొప్పున ఛార్జీ చెల్లించాలి

ఫోన్‌పే వాలెట్ రీఛార్జ్, మెయింట్‌నెస్ ఛార్జీలు తప్పనిసరి

365 రోజులు వాడకపోతే అకౌంట్ ఇన్‌యాక్టివ్




**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 19:** ఫోన్‌పే హెల్ప్ పేజీలో సమాచారం ప్రకారం.. ఒక వ్యాలెట్ వరుసగా 365 రోజుల పాటు వాడకపోతే.. అకౌంట్ ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఒకసారి వ్యాలెట్ ఇన్ యాక్టివ్ కేటగిరీలోకి వెళ్లాక ఇన్‌యాక్టివ్ మెయింటెన్స్ ఫీజు అప్లయ్ అవుతుంది. ఈ క్రమంలోనే ముందుగా కంపెనీ యూజర్లకు మెసేజ్‌లు పంపుతుంది. ఈ ఇన్‌యాక్టివ్ రుసుము త్రైమాసికానికి రూ. 100 ఉంటుంది. మీ వాలెట్‌లో తగినంత ఫండ్స్ ఉన్నప్పుడు మాత్రమే మీ వాలెట్ నుంచి ఆటోమాటిక్ గా డెబిట్ అవుతుంది. ఫోన్‌పే నోటిఫికేషన్ అందుకున్న చాలామంది వినియోగదారులు వాటి స్క్రీన్‌షాట్‌లను షేర్ చేశాకే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మెసేజ్‌లలో ఇన్ యాక్టివ్ సంబంధిత ఛార్జీలను నివారించేందుకు వెంటనే రీఛార్జ్ చేయాలి లేదా తమ వ్యాలెట్లను వాడుకోవాలని అందులో సూచించినట్లు చెబుతున్నారు. అయితే, ఈ స్క్రీన్‌షాట్‌లు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. డిజిటల్ వాలెట్‌లను చాలా తక్కువగా వాడే యూజర్లకు ఇలాంటి రుసుము ఎంతవరకు న్యాయం అనేదానిపై చర్చలు మొదలయ్యాయి. ఫోన్‌పే నుంచి మెసేజ్ అందుకున్న యూజర్లలో టిప్‌స్టర్ అభిషేక్ యాదవ్ కూడా ఒకరు. ఆయన ఆ నామీను అధికారిక ఎక్స్ హ్యాండిల్ ద్వారా ఆన్‌లైన్‌లో షేర్ చేశారు.

**ప్రతి త్రైమాసికంలో రూ. 100 ఛార్జీలు :** 12 నెలలు ఇన్‌యాక్టివ్ వ్యాలెట్లకు ప్రతి త్రైమాసికానికి రూ. 100 చొప్పున ఛార్జీ విధించనున్నట్లు యూజర్లను ఫోన్‌పే హెచ్చరించింది. చాలా మంది ఫోన్‌పే వాలెట్లను అసలు వాడరు. కేవలం బ్యాంక్ ఖాతా నుంచి నేరుగా యూపీఐని వాడుతారు. అసలు వారికి ఒక వాలెట్ అనే అకౌంట్ ఉందని కూడా తెలియకపోవచ్చు. ఇదిలా ఉంటే.. ఫోన్ పే వాలెట్ క్లోజ్ చేయాలని చూస్తే ఫుల్ కేవైసీ అడుగుతోందని యూజర్లు చెబుతున్నారు. అసలు వాడని ఈ ఫీచర్‌కు ఛార్జీలు విధించడం.. వాలెట్ క్లోజ్ చేసే అవకాశం లేకుండా చేయడమేంటి? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఈ సర్వీసు వాడాలనుకుంటే వ్యాలెట్ బ్యాలెన్స్‌లను ఖాళీ చేయడమే బెటర్ మరికొందరు అంటున్నారు. వాలెట్ వాడకపోయినా మెయింట్ నెన్స్ ఫీజు ఎందుకు చెల్లించాలని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఫోన్‌పే నిబంధనల ప్రకారం.. ఈ పెనాల్టీ కేవలం వాలెట్‌లోని బ్యాలెన్స్‌పై మాత్రమే ఎఫెక్ట్ పడుతుంది. బ్యాంకు ఖాతాలతో జరిగే యూపీఐ పేమెంట్లపై ఎలాంటి ప్రభావం పడదు. ఇన్ యాక్టివ్ యూపీఐ అకౌంట్లపై కూడా ఈ ఛార్జీ విధించే అవకాశం ఉంది.

# "నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సమీక్ష చేసిన సైబరాబాద్ సీపీ





**నిజం న్యూస్ సైబరాబాద్, జూన్ 19:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జియో ట్యాగ్ చేయబడిన 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్రతో కలిసి ఈరోజు సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఎస్‌ఐలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న సీసీటీవీ కెమెరాల ప్రస్తుత స్థితి, పనితీరు, నిర్వహణ, జియో ట్యాగింగ్ రీ-వెరిఫికేషన్ ప్రక్రియపై సీపీ సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని "నేను సైతం" సీసీటీవీ కెమెరాల వివరాలను పరిశీలించారు. శేరిలింగంపల్లి జోన్‌లో 42,475, కూకట్‌పల్లి జోన్‌లో 53,424, కుత్బుల్లాపూర్ జోన్‌లో 41,143 సీసీటీవీ కెమెరాలు ఉండగా, కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాలు ఉన్నట్లు వెల్లడించారు. సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, దర్యాప్తు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నందున ప్రతి కెమెరా సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న "నేను సైతం" సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, రీ-వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని "నేను సైతం" సీసీ కెమెరాలను జియో ట్యాగ్ చేసి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్ సంఘాలు, విద్యాసంస్థలు "నేను సైతం" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, తమ ఇళ్లు, దుకాణాల వద్ద రోడ్డు వైపు కనిపించేలా ఒకటి లేదా రెండు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ానూలు, ా×లు "నేను సైతం" సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్ర, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు, కమిషనరేట్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం

సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి తగినన్ని బస్సుల ఏర్పాటు

సంస్థ వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి



**నిజం న్యూస్ హైదరాబాద్, జూన్ 19:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గారి ఆదేశాల మేరకు, ఈ నెల 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబోయే నీట్ (చీజుజు) రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్‌ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, తమ ఇళ్ల నుండి పరీక్షా కేంద్రాల వరకు, తిరిగి ఇంటికి చేరుకోవడానికి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక ఉచిత ప్రయాణ సదుపాయం సంస్థకు చెందిన ఏసీ సర్వీసులు మినహాయించి అన్ని బస్సులలో అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ఈ పరీక్షకు దాదాపు 73 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల మార్గాలలో తగినన్ని బస్సులను నడిపేందుకు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 21 వ తేది మొదటి సర్వీసు నుంచి అర్ధరాత్రి (00.00) వరకు ఈ సదుపాయాన్ని అభ్యర్థులు వినియోగించుకోవచ్చని, ఏదైనా ఆటంకాలు ఎదురైనట్లయితే, టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040-2345 0033, 6815 3333 లలో సంప్రదించవచ్చంటూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షకు సకాలంలో చేరుకోవడానికి అభ్యర్థులు ప్లాన్ చేసుకోవాలని సూచిస్తూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ సంస్థ తరపున వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు







వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.

వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.



శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.


ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా




తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.

# ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?










ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు.

బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్




అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

# స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!

నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

**చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?**

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది



పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.